నవతెలంగాణ
నల్లగొండ
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

ఇంటర్ పరీక్షల్లో ఆరుగురు గైర్హాజరు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం మంగళవారం జరిగిన గణితం బోటనీ పొలిటికల్ సైన్స్ పరీక్షలకు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 126 మంది విద్యార్థులకు గాను 3 గురు విద్యార్థులు గైరాజరై 123 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.ఇస్మాయిల్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామంలో గల బాలికల గురుకుల కళాశాలలో 144 మంది విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరై 141 విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమ పేర్కొన్నారు.

వ్యకాస సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో వ్యకాస నమోదు కార్యక్రమాన్ని ఆసంఘం జిల్లా కమిటీ సభ్యులు మెట్టు పరమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎండాకాలం ప్రారంభమైనందున కూలీలకు అవసరమైన మంచినీళ్లు, టెంట్ ,చిన్న పిల్లలను ఎత్తుకోవడానికి ఒక మనిషిని, మెడికల్ కిట్లు, 5 లక్షల ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గ్రామ అధ్యక్షులు మెట్టు మల్లేష్ , ఉడుగు సత్తయ్య, మెట్టు నరసింహ, మెట్టు చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రాలు ఏర్పాటు

- అవగాహన కలిపించి అందుబాటులో ఉంచాలి
- రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రిజ్వి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులలో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్తు వినియోగదారాల నెంబర్ తదితర వివరాలను సరి చేసేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ఏ ఎం.రిజ్వి తెలిపారు. మంగళవారం హైదరాబాదు నుండి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ ల అమలులో భాగంగా ఇటీవల గృహ జ్యోతి పథకానికి, అలాగే ఎల్పీజీ సిలిండర్ కి సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ వినియోగదారుల యుఎస్సీ నెంబర్లను సరిచేయడం, నెంబర్లు ఇవ్వని వారినుండి వాటిని సేకరించనున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల కమిషనర్ డి ఎస్ చౌహన్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ, సిజిజి డిజి రాజేంద్ర నింజె, తదితరులు ప్రజాపాలన సేవా కేంద్రాలపై పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు..
కార్యాచరణ సిద్ధం చేయాలి

- గ్రేడ్ ఏ ధాన్యానికి ధర రూ. 2203, సాధారణ రకానికి రూ.2183
- ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన కలిపించాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

2023-24 యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అయన తన చాంబర్లో యాసంగి ధాన్యం కొనుగోలు కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో వీలైనన్ని ఎక్కువ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్, ఐకేపీ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలును పూర్తి పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించాలన్నారు. అవసరమైన తేమను కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, టార్పాలిన్ల వంటి సౌకర్యాలను ముందే సిద్ధం చేసుకోవాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం యాసంగిలో గ్రేడ్ ఏ ధాన్యం కనీస మద్దతు ధర రూ.2203 , సాధారణ రకానికి రూ.2183 నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ యాసాంగిలో సాగు విస్తీర్ణం, మార్కెట్ కు వచ్చే అంచనా ధాన్యం వివరాలు సమర్పించాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర, ఇతర వివరాలపై రైతులకు పూర్తిస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలనిన్నారు. కొనుగోలు కేంద్రాలను రవాణా కు సులభంగా ఉండే చోట ఏర్పాటు చేయాలని, 5 కిలోమీటర్ల దూరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీసం 40 టార్పాలిన్లు ఉండేలా చూడాలని, గన్ని బ్యాగులను సిద్ధం చేసి ఉంచుకోవాలని, రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు మిల్లుల జాబితాను ముందే సమర్పించాలని, అవసరమైన సిబ్బందిని, హమాలీలను సిద్ధం చేసుకోవాలని, అధికారిక స్థలాల్లో మాత్రమే ధాన్యాన్ని నిలవ ఉంచేలా చూడాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే గన్ని బ్యాగులు వాపస్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు ముందే తహసీల్దారులు, వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించాలనిఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ, మిల్లర్లు కే. నారాయణ, శ్రీనివాస్, పెద్దయ్య ,పవన్ కుమార్, పౌరసరఫలాలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

- ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట్ల, చెన్నారం ,మంత్ర తండా, గణ్య నాయక్ తండ, కేష్యా తండా, కొర్ర తండా, మెగ్యా తండా, వర్ధమానిగూడెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులకు , పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాలను పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూది పాల రేఖా శ్రీధర్ రెడ్డి జెడ్పీటీసీ పి.సరస్వతమ్మ, పీఏసీఎస్ చైర్మెన్ డి. వెనుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, వి వేమన్ రెడ్డి, సిరజ్ ఖన్, బి.సైదులు, ఎంపీటీసీలు రానీ రాజ్ నాయక్,జగన్ నాయక్, శివగౌడ్, ఇ.శేకర్ నాయక్, మాజీ సర్పంచ్లు ముత్యాలు, రుద్రమ్మ శ్రీను, లచ్చి రాంనాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, ఖైసర్ ఖాన్, జార్జిరెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ దివ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ -నకిరేకల్

ఐఐటి రామయ్య రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 10 ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ కుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన కె. లిఖిత భవాని స్టేట్ ఫస్ట్ ర్యాంక్, జి. సాత్విక్ స్టేట్ 3వ ర్యాంక్, పి. హర్షిత స్టేట్ 3వ ర్యాంక్, డి. భవ్య హర్షిణి స్టేట్ 4వ ర్యాంక్, ఆర్. శరణ్య స్టేట్ 6వ ర్యాంక్, టి. భవ్యశ్రీ స్టేట్ 8వ ర్యాంక్, కె. రితిష్ 10వ ర్యాంక్, ఎల్. పల్లవి స్టేట్ 10వ ర్యాంక్, ఎం. సుస్రుత స్టేట్ 10వ ర్యాంక్లు సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీ (హైద్రాబాద్)లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, ప్రముఖ విద్యావేత్త హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, సీఎల్బీ చైర్మెన్ రాజు విద్యార్థులను నగదు బహుమతి, షీల్డు మెరిట్ సర్టిఫికేట్లతో సత్కరించారని పాఠశాల పోటీ పరీక్షల ఇన్‌చార్జి జి. రంజిత్ రెడ్డి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ- నాంపల్లి

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు అన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి కెజెఆర్ ఫౌండేషన్ తరపున మండలంలోని 20 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మంగళవారం స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో వారికి సహాయపడుతుందన్నారు. జీవిత సవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుందని చెప్పారు. చిట్టంపహడ్, వడ్డేపల్లి, లింగోటం, టిపి గౌరారం , తుంగపాడు, మల్లపురాజుపల్లి, తిరుమలగిరి, కేతేపల్లి, నాంపల్లి-2, నెవిళ్ళగూడ, దామెర, నేరళ్ళపల్లి, నర్సింహులగూడ, జాన్ తండ, పెద్దాపురం, మహ్మదాపురం, గానుగుపల్లి, గట్లమల్లేపల్లి, తుమ్మలపల్లి పాఠశాలలకు కిట్స్ అందజేసినట్లు చెప్పారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, క్యారమ్, చెస్, లూడో, షటిల్ బ్యాడ్మింటన్, స్కిప్పింగ్ తదితర క్రీడలకు చెందిన ఉపకరణాలు ఉన్నాయని, మిగిలిన పాఠశాలలకు అందజేస్తామని తెలిపారు.

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 కోచింగ్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 ప్రిలిమ్స్ లో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి టి. విజయేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణా 45 రోజులపాటు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల ముస్లిం,క్రైస్తవులు,సిక్కులు బౌద్దులు,జైనులు,పార్సికుల విద్యార్థులు తమ దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఈనెల 22 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని తెలిపారు.9494345471, 79811 96060 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

'శ్రీ చైతన్య,నారాయణ'లపై చర్యలు తీసుకోవాలి

- జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పదవ తరగతి పరీక్షలు జరగక ముందే అడ్మిషన్ లు తీసుకుంటున్న నారాయణ, శ్రీ చైతన్య, ఇతర జూనియర్ కాలేజీలయాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సచివాలయంలో విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ నారాయణ,శ్రీచైతన్య జూనియర్ కాలేజీలు లాభాపేక్షే ధ్యేయంగా నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నాయన్నారు. కాలేజీలో కనీస సదుపాయాలు ఉండవన్నారు. ల్యాబ్స్, లైబ్రరీ, ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ ఉండదు. హాస్టళ్లలో రూముకు ముగ్గురు ఉండాల్సిన చోట పదుల సంఖ్యలో విద్యార్థులను ఉంచుతున్నారన్నారు. ఈ కాలేజీల అడ్మిషన్లు అన్నింటిని ఆన్లైన్ లోనే నిర్వహించాలన్నారు.అప్పుడే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట జి. రవి ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల తొమ్మిదిన వరకు పెండింగ్ సమస్యలను గుర్తించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ హరిచందన మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ధరణి సమస్యల పరిష్కారం కోసం మండలంలో ఉన్న ఫిర్యాదు వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కేంద్రాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్, పలువురు రెవెన్యూ జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

ఇరువురిపై సస్పెన్షన్ వేటు

- డీటెయిల్ గా ఎంక్వయిరీ కొనసాగుతుంది
- డీఈవో బిక్షపతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యార్థినుల పై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వచ్చిన ఆరోపణపై జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశానుసారం డైట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మరో ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు డీఈవో బిక్షపతి నవతెలంగాణకు తెలిపారు. వారి ఇరువురిపై పూర్తిస్థాయి ఎంక్వయిరీ కొనసాగుతుందని పేర్కొన్నారు.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ -కట్టంగూర్

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన పొడిచేటి పాపులు రోజువారీగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కిందపడడంతో తీవ్రగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు పాపులును చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆస్పత్రి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.



ట్రాక్టర్ ఎత్తుకెళ్లిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ లో గత నెల 18వ తేదీన ట్రాక్టర్ ఎత్తుకెళ్లిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు సీఐ ఎం. నర్సింలు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ట్రాక్టర్ దొంగతనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దొంగతనం చేసిన నిందితుడు మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల గణేష్ ట్రాక్టర్ ఎత్తుకెళ్లినట్లు గుర్తించామన్నారు. దొంగిలించబడిన ట్రాక్టర్, ట్రైలర్ హాలియా పట్టణంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు హాజరు పరిచినట్లు తెలిపారు. కేసులో దర్యాప్తు సహకరించిన కానిస్టేబుల్ తిరుపతయ్య, హోంగార్డ్ సింహాద్రి, రాజారాం, శంకర్ ,యాదయ్యలను అభినందించారు.

పీడీఎస్ బియ్యం
అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి
- 75క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చందన దీప్తి హెచ్చరించారు. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ టీం నాంపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో నాంపల్లి మండలం మెల్లవాయి గ్రామం వద్ద ఉన్న మల్లికార్జున రైస్ మిల్లు వద్దకు చేరుకుని తనిఖీ చేశారు. అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటో , మహీంద్రా బొలెరో ట్రాలీ లోడ్ లో 75 కింటాళ్ల పీడీఎస్ బియ్యం బస్తాలు అక్రమ రవాణాకు సిద్దంగా ఉన్నాయి. దానిపై రైస్ మిల్లు యజమానిని విచారించగా వీరమల్ల నాగార్జున్, వీరమల్ల వీరమల్ల రమేష్ వీరు మండల గ్రామస్తుల నుండి చౌక ధరలకు పీడీఎస్ బియ్యాన్ని సేకరించి ట్రాలీ ద్వారా నాగర్ కర్నూల్‌లోని పౌల్ట్రీ ఫారాలకు విక్రయిస్తున్నారు. వీరితో పాటు అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు డ్రైవర్ల పైన కేసు నమోదు వీరి వద్ద నుండి 75 కింటాల్ పీడీఎస్ బియ్యం, రవాణా చేయుటకు ఉపయోగిస్తున్న ఒక అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనం, మహీంద్రా బొలరో ట్రాలీ వాహనం స్వాధీనం. చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం పోలీసు శాఖ నిరంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలిపారు.

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ -పెద్దవూర

విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఏటీడీఓ లక్ష్మారెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రం లోని ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న వంద రోజులు ప్రత్యేక ప్రణాళికను, విద్యార్థుల బెస్టు అటెండెన్సు ను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి మెనూ విషయాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని వేడిగా విద్యార్థులకు వడ్డించాలని, వార్డెన్‌ను ఆదేశించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి నైపుణ్యాలను పరీక్షించారు.. అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో మెలిగి పాఠశాలకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చు కోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఎక్కువ జిపిఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సంధ్య, సురేందర్, సైదులు, శాంతి, షాహిద్ బేగం పాల్గొన్నారు.

కరెంట్, గ్యాస్ సబ్సిడీకి దరఖాస్తులు చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

గృహజ్యోతి రాని వారికి తిరిగి ఆన్‌లైన్‌కు మిర్యాలగూడ మున్సిపాలిటీలో 12 బృందాలు విద్యుత్ వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏ కారణం వల్ల లబ్ది చేకూరకుంటే పట్టణ ప్రాంత వాసులు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. దరఖాస్తు దారులు వచ్చి ఆన్ లైన్ చేసుకుందామనుకుంటే పోర్టల్ లాగిన్ కాకపోవడంతో దరఖాస్తులు తీసుకుంటున్నారన్నారు. కంప్యూటర్ రసీదు మాత్రం ఇవ్వడం లేదని పోర్టల్ లాగిన్ అయిన తర్వాత ఇస్తారని తెలిపారు. 1, 2, 3, %ఎ%4 వార్డులు సిఓ సరిత, 33,34,35,45 వార్డులు సిఓ ఎం. శ్రీనివాస్, 5,15,16,17 సిఓ ఎం. భవాని, 18,19, 36,37 వార్డులు ఎస్.సైదులు, 20,46, 47 సంధ్యారాణి సీనియర్ అసిస్టెంట్, 6,7,21, 22 రానా ప్రతాప్ సిఓ, 8,9, 10,11 సిలర్ జానీ మెప్మా, 12,13,14,31, 32 వెంకటేశ్వర్లు సిఓ, 29, 30, 38, 48 ఎన్. సుబ్రహ్మణ్యం, 26, 27, 28, 40 ఎండి.ఏజాస్, 23, 24, 25, 39 వార్డులు జి.వెంకటేశ్వర్లు సిఓ దరఖాస్తూలు స్వీకరిస్తారని తెలిపారు.

తహసీల్దార్‌గా విజయ్ కుమార్



నవతెలంగాణ -చింతపల్లి

మండల తహసీల్దార్‌గా పి.విజయ్ కుమార్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శంషుద్దీన్ సీఎం క్యాంప్ ఆఫీస్ కు బదిలీపైవెళ్లారు. తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దిర్శించర్ల గ్రామంలో 25 లక్షల రూపాయల గ్రామీణ ఉపాధి హామీచట్టం ద్వారా సీసీరోడ్డు, డ్రయినేజీ పనులకు జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారీ నీటి పారుదల శాఖ, పౌరసరపరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో పనులను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వెంకటసైదులు యాదవ్, మాగంటి జయమ్మ జొన్నలగడ్డ చిన్నసైదులు, పడిగపాటి సైదిరెడ్డి, జలీల్,కర్నె సైదిరెడ్డి, కుర్రి శ్రీను, నన్నెపంగ శ్రీను, బుర్రి శ్రీను, ఆర్‌కే.అంకుష్, సునీల్ పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్లకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మస్జిద్ ఏ రహమానియా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన మున్సిపల్‌చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్‌చైర్మెన్ అలక సరిత, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన వెంకట్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఖాదర్, మండల అమీర్‌సాబ్ భారీ, మజీద్ ఉపా ధ్యక్షులు యూసుఫ్, కార్యవర్గ సభ్యులు ఖాశీం, షరీఫ్, రియాజ్, రషీద్, మౌలానా ఏహత శా ఆలం,తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణ

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీనియర్ సిటిజన్స్‌కు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు కల్పించనున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం గతంలో 80 సంవత్సరాల వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించిందన్నారు.ఇప్పుడు ఎన్నికల నిబంధన 27 -ఏ క్లాజ్ (ఇ) ని సవరించి ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాలపై బడిన వారికి అవకాశం కల్పించి ందన్నారు.అర్హులైన వృద్ధులు హోమ్ ఓటింగ్ వినియోగించుకోవచ్చన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, హుజూర్‌నగర్ సంఘం నాయకులు చెన్న సోమయ్య, ఎంఎస్ఎన్.రాజు మంగళవారం మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పెన్షనర్ల సంఘం నాయకులు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలలో రెండు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.పెన్షనర్ల సంఘం సమావేశానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సమావేశానికి హాజరయ్యే విధంగా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో కల్యాణం కృష్ణయ్య ,సుదర్శన్‌రెడ్డి,బొల్లు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



'రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి'

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రుణమాఫీ కాకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం రూ.2 లక్షల లోపు రుణాలన్నింటిని మాఫీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు డబ్బులు కేవలం మూడు ఎకరాలకు మాత్రమే ఇచ్చారని మిగిలిన రైతులకు రైతు బంధు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తండ చంద్రయ్య, పార్టీ సభ్యులు మాణిక్యం, దేవరకొండ బిక్షం, మురపాక సైదులు, ఏరగాని సైదులు, కానుగు దుర్గయ్య, ఐలయ్య మామిడి లింగయ్య, పిడమర్తి నరసయ్య ,కవితలు పాల్గొన్నారు.

'ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు'

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులు భవిష్యత్‌పై ఆసక్తి పెంచుకొని,ఏకాగ్రతతో కష్టపడి చదివితేనే పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు డి.శివ య్య విద్యార్థులకు సూచిం చారు. మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాం శాలలో కొత్తతండా గ్రామానికి చెందిన బానోతు శ్రీనునాయక్ ఆర్థికసాయంతో పేద విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉమారాణి, కవిత, ఉప్పయ్యానాయక్, వెంకయ్య, పద్మావతి, మంజుల, శ్రీదేవి, సిఆర్పి రవీందర్ పాల్గొన్నారు.



'సీసీ కెమెరా కాదు..పౌష్టికాహారం పెట్టాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి

అంగన్‌వాడీకేంద్రాల్లో పెట్టాల్సింది సీసీకెమెరాలు కాదని..పౌష్టికాహారం పెట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్ అన్నారు .మంగళవారం మండలకేంద్రంలోని ఎమ్మెస్ భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు.నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకొని జిల్లా స్థాయి అధికారులను నియమించాలన్నారు.వారి పర్యవేక్షణలో బాగోగులు చూసుకోవాలన్నారు.అలాగే అంగన్వాడీలను ఇతర పనులకు వాడుకోకుండా వారిని కేవలం వారి పనులకే పరిమితం చేయాలన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించి సెక్టార్ మీటింగ్‌ల సమయంలో ప్రయాణచార్జీలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టువదలని విక్రమార్కుడు

- చిల్పకుంట్ల వాసి యనగందులవెంకటనారాయణ

నవతెలంగాణ-నూతనకల్

24 సంవత్సరాల నుండి టీచర్ ఉద్యోగం కోసం పోరాడుతూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని వాటిని అధిగమిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రయివేట్ ఉద్యోగిగా పని చేస్తూ పట్టుదలని విక్రమార్కుడిలా చదివి చివరకు టీజీటీ ఉద్యోగాన్ని తన సొంతం చేసుకున్నారు.మండలంలోని చిల్ప కుంట్ల గ్రామానికి చెందిన యన గందుల వెంకటనారాయణఒకవైపు తన భార్యా పిల్లలను తల్లి దండ్రులను పోషించుకుంటూ మరొక వైపు కష్టపడి చదువుతూ ముందుకు వెళ్తున్న తరుణంలో కరోనా రావడంతో పాఠశాలలు నడవకపోవడంతో జీతం లేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం కొట్టు కొట్టు తిరుగుతూ కిరాణా సామానులు టీవీఎస్ ఎక్సెల్ బండిపై అమ్ముతూ మొక్కవోని శ్రమతో శ్రమిస్తూ నేటి యువతతో పోటీపడుతూ సుమారు 48 ఏండ్ల వయస్సులో ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు.చదువాలనే పట్టుదల ఉండాలే గానీ దానికి వయస్సు,పేదరికం అడ్డే కాదని నిరూపించి చూపించారు.తాను సాధించిన ఈ విజయానికి కుటుంబసభ్యులు, బంధువులు,తన మిత్రులు, చిన్ననాటి స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



నాన్‌టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మైనారిటీ గురుకులాల్లో నాన్ టీచింగ్‌గా పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో పని చేసేందుకు అభ్యర్థుల అనుభవం ఆధారంగా మెరిట్‌జాబితా తయారు చేసి అవుట్‌సోర్సింగ్ విధానంలో అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను, జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో రూమ్ నెం.5 నూతన కలెక్టర్ కార్యాలయంలో,అలాగే రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ కార్యాలయం నల్లగొండలో ఈ నెల 11 న సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏ ఎం.రిజ్వి అన్నారు.మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహన్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల పరిశీలనపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మండలాలు,మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు.గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలపై లబ్దిదారులు చేసుకున్న దరఖాస్తుల అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులో అప్లికేషన్ నెంబర్, ఆధార్ లింకేజీ, గ్యాస్ కన్స్యూమర్ నెంబర్, రేషన్‌కార్డు నెంబర్, సెల్‌నెంబర్ తప్పక ఉండేలా పరిశీలన చేయాలని సూచించారు.ఒకే కుటుంబంలో ఉండి రెండు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. జిల్లా వారీగా నివేదికలను జిల్లా కలెక్టర్ల లాగిన్ ద్వారా పంపించాలన్నారు.అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ వెబెక్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు.అర్హులైన లబ్దిదారులకు గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు అందేవిధంగా కృషి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఎస్ఓ మోహన్‌రావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, సీపీఓ కిషన్, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తేజ విద్యాలయాన్ని సందర్శించి విజయవాడ పాఠశాల అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామం కేఎల్‌ఆర్‌లో ఉన్న తేజ విద్యాలయాన్ని విజయవాడ చిల్డ్రన్ స్కూల్ అసోసియేషన్ నుంచి 39 కరస్పాండెంట్స్ సందర్శించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి మంగళవారం పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా విద్యాబోధనలో వినూత్న విధానాలను అనుసరిస్తున్న (38) పాఠశాలను సెంటర్‌ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్ సంస్థ గతంలో ప్రకటించిందని పేర్కొన్నారు. ఆ జాబితాలో తేజ విద్యాలయ చోటు సాధించడం తెలుసుకుని విజయవాడ పట్టణ పరిసరాలకు చెందిన (39) పాఠశాలల యాజమాన్య సభ్యులు తేజ విద్యాలయాలు సందర్శించారన్నారు.వారంతా ప్రత్యేక బస్సులో ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల పని విధానాన్ని చూసి పిల్లలు, అధ్యాపకులతో, ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. తేజ విద్యాలయ అనుసరిస్తున్న వినూత్న విధానాలను తిలకించారు. సత్సంగ్ కార్యక్రమంలో కలిసి పాల్గొన్నారు. మా తోటను దర్శించారు. పిల్లలకు ఇష్టమైన గ్రంథాలయం , గణిత , తెలుగు ల్యాబ్‌లు , సైన్సు పరిశోధన శాలలు చూశారు.రోజు వారి పాఠశాల బోధనలో వార్తా పత్రికలు చదవడం దాని మీద వారం వారం పరీక్ష రాయడం గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఇంకా అనేక బోధన విషయాలను గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీసీఎస్ఏ సెక్రెటరీ చిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సమన్వయం చేశారు. ప్రెసిడెంటు వెనిగళ్ల అమ్మాజి తేజ విద్యాలయ విధానాలు పిల్లలో సృజనను పెంచేవిగా ఉన్నాయని, మీకు చాలా ఉపయోగపడతాయని చెప్పారు.అనంతరం తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డిని సత్కరించడమైనది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అభివృద్ధినిల్..అవినీతి ఫుల్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిస్థితి అభివృద్ధి నిల్.. అవినీతి ఫుల్ అనే మాదిరిగా మారిందని సీపీఐ(ఎం) మండల నాయకులు,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య విమర్శించారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ ఏర్పడి ఐదేండ్లు కావొస్తున్నా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.మున్సిపల్‌లో కుక్కలు, పందులు, కోతులు, దోమలు, ఈగలు పేరుకపోయిన చెత్త తప్ప అభివృద్ధి జరిగిన దాఖలాలు ఎక్కడాలేవన్నారు.కుక్కలు వీధుల వెంట విపరీతంగా పెరిగిపోవడం వల్ల బజారుల వెంట మనుషులు నడవలేని పరిస్థితి ఏర్పడ్డదన్నారు. తిరుమలగిరి మున్సిపల్ పదో వార్డులో నల్లాలు సరిగా లేక నీళ్ల బజార్ల వెంట పోతున్నాయని అధికారుల దృష్టికి అనేక దఫాలుగా తీసుకపోయినా మున్సిపల్ అధికారులకు దున్నపోతు మీద వాన పడ్డ చందంగా కూడా లేదన్నారు.తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బుడిగజంగాల కాలనీలో నల్ల బిల్లులు కట్టిన ఇప్పటివరకు అక్కడ నల్లాలు, సిసి రోడ్లు లేవు, సుందరయ్య కాలనీలో సీసీ రోడ్లు , డ్రైనేజీ లేదు కాలనీలలో పేదలు నివసిస్తున్న ప్రాంతాలలో కనీస మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం మున్సిపల్ డెవలప్ అయిందని డప్పు కొట్టుకుంటున్నారు తప్ప డెవలప్ అయిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. మున్సిపల్ ఏర్పడడం వల్ల సుమారు 3000 మంది ఉపాధిని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీలుగా ఉండగా అనేకమంది పేదలు గ్రామీణ ఉపాధి హామీ పనికి పోయి కూలి డబ్బులతో పూటకడుపుకునేవారు కాని మున్సిపల్ ఏర్పడిన తర్వాత ఉపాధి పనిని బంద్ చేయడం వల్ల అనేకమంది సుమారు 10, 20 కిలోమీటర్లు ఆటో మీద ప్రయాణం చేసి కూలి చేసుకోవలసినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపల్ ఏర్పడడం వల్ల నల్లా బిల్లులు, ఇంటిపన్నులు, కరెంటుబిల్లులు, నిర్మాణ పనులు పన్నులు పెరిగి పేదలపై భారాలు మోపుతున్నారే తప్ప పేదలకు ఒరిగిందిలేదన్నారు.సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల్ నాయకులు నిర్మల యాదయ్య,కేవీపీఎస్ మండల నాయకులు పానగంటి శ్రీను, రైతుసంఘం నాయకులు కడారిలింగయ్య, మూల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంట్ ఎన్నికల్లో అప్రజాస్వామిక రైతు ప్రజావ్యతిరేకి బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.మంగళవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ పదేండ్లలో తెలంగాణకు ఏం ఒరగపెట్టారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా ఆదాని, అంబాని లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టా రన్నారు.గతంలో ఏనాడు లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్నారు. మోడీ అనుసరించిన విధానాల వలన సామాన్య ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయని విమర్శించారు.కరోనా కాలంలో ప్రజలను ఆదుకోవడంలో విఫల మయ్యారని విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేస్తుంటే మోడీ గుడుల చుట్టూ తిరుగుతున్నాడని, ప్రజలలో ఉన్న సెంటిమెంట్‌తో మరల అధికారంలోకి రావడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నా రన్నారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. 60ఏండ్లు నిండిన రైతులకు పెన్షన్ కల్పించాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసరించ కోవాలన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి బందెల అబ్రహం అధ్యక్షత వహించగా మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కడెం లింగయ్య, సంకేపల్లి సత్యనారాయణరెడ్డి, వనం సోమయ్య, నిర్మల యాకయ్య, ఆవుల సోమయ్య, భూతరాజు వెంకటయ్య, నాగులగాని వెంకన్న, రాయుళ్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



'సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం భావితరాలకు ఆదర్శం'

నవతెలంగాణ-తుంగతుర్తి

గిరిజనుల ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ మహారాజని,బంజారా జాతి ఐక్యతకు,అభ్యున్నతికి సంతు సేవాలాల్ చేసిన కృషి ఎనలేనిదని,ఆయన జీవితం భావితరాలకు ఆదర్శమని ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జయపాల్‌నాయక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట,ఈనెల 10వ తేదీన మండలకేంద్రంలోని సిరిఫంక్షన్‌హాల్‌లో జరగబోయే సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన చలో తుంగతుర్తి పోస్టర్‌ను ఆయన గిరిజనసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అడవిబిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన,ఆధ్యాత్మిక దృక్పథం,సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం వారు చేసిన కృషి గొప్పదని ఆయన సేవలను కొనియాడారు.తన ప్రజలను బయట ప్రపంచం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంతు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండలఅధ్యక్షులు అంబటిరాములు,ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగునాయక్, జిల్లా అధ్యక్షులు వెంకన్ననాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సోమ్లానాయక్,జిల్లా నాయకులు దారాసింగ్,వెంకన్న, కిషన్‌నాయక్, నూతనకల్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, తిరుమలగిరి అధ్యక్షుడు కిట్టునాయక్, సీనియర్ నాయకులు హేమానాయక్, దారాసింగ్, లింగానాయక్ పాల్గొన్నారు.



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన ప్రధానమంత్రి విశ్వకర్మయోజనకు నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభిస్తుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై. దీన్‌దయాల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గంలో విశ్వకర్మ యోజన గురించి అనేక మందిని ప్రజలు చైతన్యపరిచి సుమారుగా ఈ కార్యక్రమంలో 2400 మందిని చేర్పించామన్నారు.దరఖాస్తు చేసుకున్న వారిని చిన్న చిన్న కారణాలతో నిరాకరించవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని ఎల్లాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెమ్మాది సుజాత సైదులు కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తీగల శేషరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తమ పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తమవంతుగా రూ.10వేల ఆర్థికసాయాన్ని గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో నెమ్మాది సుందరయ్య, చిట్టిబాబు, మహేష్, సైదులు, ప్రతాప్, వంశీ, బన్నీ, నవీన్ పాల్గొన్నారు.

నిరుపేద మహిళలను లక్షాధికారులుగా మార్చడమే లక్ష్యం

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద మహిళలను లక్షాధికారులుగా మార్చడమే లక్‌పతి దిది లక్ష్యమని డీపీఎంలు లక్ష్మీనారాయణ, ఆంజనేయులు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో జరిగిన చిలుకూరు, హుజూర్ నగర్ మండలాల వీఓఏల శిక్షణా శిబిరంలో మాట్లా డారు. ఈ పథకాన్ని 2023 రాజస్థాన్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభి ంచారన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగా లని, గ్రామాలలో గ్రామ సంఘం అసిస్టెంట్లు ప్రతి మహిళకు ఆదాయం వచ్చే జీవనోపాధి చేపట్టి సంవత్సరానికి రూ.లక్ష నికర ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ పతి దిది ట్రైనర్ గుండాల సైదయ్య ఏపీ అమ్ములు రెమిడీల దుర్గాప్రసాద్ ,స్వరూప,డీజీఎం మల్లేశ్, సీసీ కె.గురుమూర్తి, స్వరూప, పరిమళ,అకౌంటెంట్ కే.కోటేశ్వరి,వీఓఏలు నిర్మల, సరిత, రేణుక, సైదులు, వసంతరావు ,గిరిజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యత

నవతెలంగాణ-పాలకవీడు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చే దిశగా, మండల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మంగళవారం మండలంలోని మూసోడ్ల సింగారం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి మంజూరైన రూ.25 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్‌తో కలిసి ప్రారంభించారు.మండల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్‌నాయక్, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి, బూసిపల్లి వెంకట్‌రెడ్డి, తీగల శేషరెడ్డి,చింతలచెర్వు కోటయ్య, రావుల కోటయ్య, బోయబోయిన భిక్షం, సైదిరెడ్డి, లాలు, రాజ, బుడే ,హిమాస కోటయ్య, సైదులు, అభి, సైదులు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





10న బహుజన రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 10న సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే బహుజన రాష్ట్ర మొదటి మహాసభను విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ మెంతబోయిన సింహాద్రియాదవ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలపరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో దళిత బహుజన విప్లవోద్యమ నిర్మాత మారోజు వీరన్న స్తూపం వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బహుజన మహాసభ రాష్ట్ర నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్‌యాదవ్,బుడిగె మల్లేష్ యాదవ్, బత్తుల వెంకన్న,మాంద్ర మల్లయ్య యాదవ్,జిల్లా నాయకులుసాగర్,గౌడ జనహక్కులపోరాటసమితి జిల్లా నాయకులు సుదర్శన్,రాము,తొట్ల శంకర్,ఓర్సు ఎల్లయ్య,ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి పారువేట

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహాస్వామి బ్రహ్మో త్సవాలను పురస్క రించుకొని మంగళ వారం పారువేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పారువేట కార్యక్రమంలో సంప్రదాయాల ప్రకారం లక్ష్మీ నరసింహస్వామిని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశ్వ వాహ నంపై స్వామివారిని పుర వీధుల గుండా నరసింహుని అవతారంలో స్వామి వారి తరపున ఈటెను విసిరి పారువేట ఉత్సవం నిర్వహించి స్వామి వారిని తిరిగి ఆల యానికి చేర్చారు.ఈ సందర్భంగా పలు సాం స్కృతిక కార్యక్రమాలతో స్వామివారిని ఊరేగిం చారు. బ్రహ్మోత్సవాలకు సహకరించిన పలువురికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొరపాక సత్యం,తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, బైరబోయిన మహారాజ్, వేల్పుల రమేష్,శిగ నసీర్‌గౌడ్,కొరవిడత అవిలయ్య, ఉత్సవకమిటీ సభ్యులు రత్నంలక్మాజీ, జేరిపోతుల సోమయ్య, ఏఈఓ శ్రీనివాసరెడ్డి,ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు పవన్,ఆనంద్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ జీరో బిల్లు పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా గృహజ్యోతి లోని విద్యుత్ బిల్లు ను జీరో బిల్లుగా మంగళవారం మండల కేంద్రంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డిలతో పాటు విద్యుత్‌శాఖ లైన్‌ఇన్‌స్పెక్టర్ తొట్ల వెంకన్న లబ్దిదారులకు అందజేశారు.ఆరు క్లారిటీలలో భాగంగా ఉచిత విద్యుత్ లబ్దిదారులకు జీరోబిల్లును అందజే అందజేయడం పట్ల లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.హర్షం వ్యక్తం చేసిన వారిలో మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకటయ్య,డీసీసీ కార్యదర్శి, కళ్లెం కృష్ణారెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఆ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డినర్సిరెడ్డి, బండపల్లిసాగర్, గణేష్, సాబాదివాసు, జాకీర్‌హుస్సేన్, బాబురావు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

'ఆర్ఐ, ఏఆర్ఐలను బదిలీ చేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పులు సుధాకర్ రావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ బాణాల రాంరెడ్డిలను తక్షణమే బదిలీ చేయాలని జాతీయ రాష్ట్ర ఎన్నికల అధికారులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రవి మంగళవారం ఫిర్యాదు చేశానని తెలిపారు. చౌటుప్పల్ మండలం తాళ్లసింగారం విఆర్ఓగా బాణాల రాంరెడ్డి పంతంగి గ్రామ రెవెన్యూ అధికారిగా కొప్పుల సుధాకర్‌రావు 2008-16 వరకు పని చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇదే చౌటుప్పల్ మండల రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు పొంది పనిచేస్తున్నారన్నారు. మండల రెవెన్యూ అధికారులు కాబట్టి రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బూత్ అధికారులుగా వీళ్లకు విధులకు వెళ్ళవలసి ఉంటుంది. కనుక ముందస్తుగా ఎన్నికల బదిలీల్లో భాగంగా పై ఇద్దరు అధికారులు మండలం నుంచి బదిలీ చేయాలని తూర్పింటి రవి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.పై ఇద్దరూ అధికారులు ఇక్కడే ఉంటే రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా వ్యవహరిస్తారని తక్షణమే బదిలీ చేయాలని తూర్పింటి రవి కోరారు.

మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతు చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోయాయని వెంటనే చెరువులు కుంటలు నింపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, జిల్లా వ్యాప్తంగా 17 మండలాల్లో రైతులకు పూర్తిగా నష్టపోతున్నారని ఇకనైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గొర్రెలకు మేతగా మారుతున్న వరిచేలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



రోజు రోజుకు ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు అరగంటిపోయి, చేతికంది రావాల్సిన వరిపంటలు చివరి దశలో ఎండిపోయి గొర్రెలు, పశువులకు మేతగా మారిపోతున్నాయి. బోరు బావులకు నీరు అందక పంట పొలాలకు నేర్రెలు బారుతున్నాయి. వరి పంట పొట్ట దశలో నిట్ట నిలువునా ఎండిపోతోంది. సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చేదెట్లా అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. తగిన నష్టపరిహారం అందజేసి ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఎండిన వరి చేనును గొర్రెల, పశువుల మేత కోసం అడ్డికి పావు షేరు చొప్పున ఎకరాకు రూ.8 వేలకు అమ్ముకుంటున్నారు. మరి కొంతమంది రైతులు అప్పులో మరింత అప్పు అనుకుని గొర్రెలను కొనుక్కొని ఎండిన చేను మేపుకుంటున్నారు. ఎండిన వరి చేను తిన్న గొర్రెలు తను తెచ్చిన అప్పులు తీర్చలేక పోతాయా అనే మొండి ధైర్యంతో వ్యవసాయాన్ని నెట్టుకొస్తున్నారు. మండలంలో ఈ ఏడు సరైన వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. రబీ సీజన్లో బోరు బావులు పుష్కలంగా నీరు అందించడంతో 9,628 ఎకరాలు వరి సాగు చేశారు. ఈ ఏడు కురవాల్సిన వర్షం కురవ లేదు. సగటున 507.5 మి.మి వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 499.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయింది. దీంతో వేసవికాలం ఆరంభంలోనే భూగర్భ జలాల అడుగంటి పోతున్నాయి. సాగు చేసిన వరిలో ఇప్పటికే 50 శాతం పంట ఎండిపోయింది. ప్రభుత్వ ఆపన్న హస్తం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి: కోర్ర శంకర్- గిరిజన రైతు



నాలుగున్నర ఎకరాలకు నాలుగు ఎకరాలు వరి ఎండిపోయింది. ఈ పంటకు రైతుబంధు రాలేదు. అప్పు తెచ్చి సాగుచేసిన నాలుగున్నర ఎకరాల సాగు చేసినందుకు దున్నకానికి, నాటు వేసినందుకు రూ.27వేలు, 15 అడుగు పిండి బస్తాలకు 22 వేలు, యూరియాకు 5 వేలతో పాటు వరాలు తీసినందుకు, మందు చల్లినందుకు, పిచికారి చేసినందుకు, పచ్చగల్లు తీసినందుకు మొత్తం రూ.2 లక్షలు ఖర్చయింది. ఉన్న అర ఎకరం పండుతదో ఎండిపోతదో తెలవని పరిస్థితి దాపురించింది. ఎండిన వరి చేను వదిలేయలేక మరో రూ.1లక్ష అప్పు తెచ్చి పది గొర్రెలు తెచ్చిన ఇవైనా అప్పు తీరుస్తాయో లేదో తెలవని పరిస్థితి. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప మరో మార్గం లేదు.



జాప్యంలేకుండా రైతుబంధు ఇవ్వాలి

- రేషన్ కార్డు లేని పేదలకూ రైతుబంధు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

జాప్యం లేకుండా రైతుబంధును వెంటనే రైతు ఖాతాలో జమ చెయ్యాలని, అలాగే రేషన్ కార్డు లేని పేద రైతులకు కూడా రైతుబంధు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యాసంగి పంటకు సంబంధించిన రైతుబంధు నేటికీ అందరికీ ఇవ్వకపోవడంతో రైతులుఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వము ప్రతి పథకము అమలుకు రేషన్ కార్డు ముడిపెట్టడంతో చాలామంది పేదలకు గత పది పదిహేను సంవత్సరాలుగా గత ప్రభుత్వాలు రేషన్ కార్డులు ఇవ్వక అర్హత కలిగిన పేదలు రేషన్ కార్డు లేక అనేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాల్లో కరువు తీవ్రంగా ముందుకు వస్తున్న పరిస్థితి ఉన్నదని అక్కడక్కడ పంట పొలాలు కూడా వెండి పోతున్నాయని వాటన్నింటినీ ప్రభుత్వ అధికారులు అంచనా వేసి వారికి నష్టపరిహారం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నర్సింహ్మా ప్రభుత్వాన్ని కోరినారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాసు ఈదయ్య తల్లి బోదాసు అంజమ్మ వైద్య చికిత్స నిమిత్తం 2,25,000 రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు, కార్యక్రమంలో పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, దంతూరి మాజీ సర్పంచ్ ధోటి కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ బోదాసు శీను, సిద్ధగోని మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి'

నవతెలంగాణ-వలిగొండరూరల్

విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్టు చైర్మెన్ పబ్బు నారాయణ అన్నారు. మంగళవారం యూత్ ఫర్ సేవ వారి సహకారంతో జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోకారం గ్రామంలోని ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, జామెటరీ బాక్స్‌లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ ప్రతినిధి మెంగ అరవింద్, జగన్నాథం ట్రస్టు సభ్యులు చెర్క వెంకటేష్, మద్దెల రాజయ్య, తుర్కపల్లి సురేందర్, కవిడే సురేష్, నారి రామస్వామి, జంగయ్య, శనిగారపు పాండు, కొమ్మగోని అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా ఎల్ఆర్ఎస్ పథకాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(LRS) పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ నాయకుడు ఉప్పు కృష్ణ మంగళవారం డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీతక్క గతంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ పథకాన్ని పూర్తిగా ఉచితంగా అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు.గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేటీఆర్ పిలుపుమేరకు రేపు నియోజకవర్గ కేంద్రాలలో ఎల్లుండి జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.

మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం సెక్రటేరియట్‌లో పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్ మెంట్ మంత్రి సీతక్కని కలిసి పెండింగ్‌లో ఉన్న గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులకు కావలసిన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి కావలసిన నిధులను వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మేడిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహా విష్కరణకు మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడుగుల కుమార్, కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల దశరథ బాల మల్లేష్, రామచందర్ పాల్గొన్నారు.



నీటి సరఫరాకు జాగ్రత్తలు తీసుకుంటాం

- మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

రానున్న వేసవి దృష్ట్యా మున్సిపల్ పరిధిలోని ప్రజలు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ప్రైవేట్ బోర్లు ఉన్నట్లయితే వాటిని మున్సిపాలిటీకి అప్పగించినట్లయితే వాటి నిర్వహణ బాధ్యత మున్సిపల్ పాలకవర్గం తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశం, సిపిఐ ఎం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, దండ హిమబిందు అరుణ కుమార్, అంతటి విజయలక్ష్మి, ఆలే నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగ అరుణ, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష, కామిశెట్టి శైలజ, ఎండి బాబా షరీఫ్, మున్సిపల్ అధికారులు వేణు కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుల్లయ్య మృతి పార్టీకి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్



నవతెలంగాణ-గుండాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పోచం పుల్లయ్య మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మంగళవారం పోచం పుల్లయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోత్కూరు ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ ఆర్గనైజ్ నుండి మొదలైన ఆయన పోరాట జీవితం సీపీఐ(ఎం) పార్టీ నాయకునిగా మోత్కూరు ప్రాంత పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. డీవైఎఫ్ఐ రామన్న పేట డివిజన్ అధ్యక్షునిగా, ప్రజాశక్తి విలేఖరి, చేనేత కార్మిక సంఘం నాయకుడిగా అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఆయన మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరనిలోటని, చివరి వరకు కమ్యూనిస్టుగా కొనసాగారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మలేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ,టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు,కందుకూరి నర్సింహ,గుండు లక్ష్మి,మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బకాయి జీతాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధం గ్రామ పంచాయతీ వర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. నెలసరి జీతాలు చెల్లించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించడం ప్రభుత్వానికి తగదన్నారు. మండలంలోని కొత్తలాపురంలో 8 నెలలు మల్లారెడ్డిగూడెంలో ఏడు నెలలు చొప్పున ప్రతి గ్రామపంచాయతీలో కార్మికులకు నెలసరి జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రతి నెల మొదటి వారంలోనే కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు.రూ.10 లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు.5 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వారందరికీ పర్మినెంట్ చేయాలన్నారు. నెలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. జీవో నెం.50ని సవరించాలన్నారు. వాటర్ మెన్లకు సైకిల్, టార్చిలైట్ ఇవ్వాలన్నారు. అర్హులైన కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా నియ మించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాచకొండ కృష్ణయ్య, గ్రామపంచాయతీ కార్మికులు భద్రగోని వెంకటేశం, దర్శనం చంద్రయ్య, నందిపాటి అండాలు, భీమనపల్లి సాయిలు, కోమ, మోత్య తదితరులు ఉన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-భువనగిరిరూరల్

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మోత్కూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలసి ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు ఆజ్యం పోసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని, భూమి, భుక్తికోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహెూన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని కీర్తించారు. 1927 ఏప్రిల్ 3న జన్మించిన రైతాంగ వీరుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన మహెూన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో యాదవ వంశంలో దొడ్డి కొమురయ్య జన్మించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్య గారిని అన్నారు. ఒకప్పుడు నిజాం పాలనలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు దారుణంగా ఉండేవని. భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా ప్రజలకు హక్కులు ఉండాలని దొడ్డి కొమురయ్య గ్రామాల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. బానిసత్వాన్ని నిర్మూలించేందుకు గ్రామగ్రామానా సమావేశాలు పెట్టి ప్రజల్ని ఏకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షునిగా పంగ రవి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పీడీఎస్‌యూ (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పంగరవి నియామకమయ్యారు. హైదరాబాద్, నారాయణగూడలో హెచ్.డి.ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పంగరవి, తోట రాజేష్‌ల అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. పీడిఎస్‌యు విద్యార్థి ఉద్యమంలో అమరులైన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా పంగ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట రాజేష్‌లతోపాటు మరో ఏడుగురు సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

స్థానిక టై అండ్ డై ఫంక్షన్ హాల్‌లో మంగళవారం లీడ్ బ్యాంకు యాదాద్రి ఆధ్వర్యంలో చేనేత కార్మికులు మరియు చిన్న సూక్ష్మ మధ్యతర పరిశ్రమల వ్యాపారులతో బ్యాంకులోని వివిధ పథకాలలో లబ్ధి పొందే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్బిఐ ఆర్‌డి కే.నిఖిల, ఆర్బిఐ డిజిఎం టీ.జగదీష్, ఆర్బిఐ ఎంజిఎస్ గోమతి లీడ్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. చేనేత కార్మికులు బ్యాంకుల్లో రుణాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పై వారితో సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలకు చెందిన వ్యాపారాలు రుణాలు పొందడంతో పాటు డిజిటలేషన్ బ్యాంకు పై అవగాహన కల్పించారు. చేనేత రంగంలో కార్మికులు బ్యాంకులో డిజిటరేషన్ తమ వ్యాపారి అభివృద్ధిలో రుణాలను అందించేందుకు బ్యాంకులో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని అన్నారు. అనంతరం చిన్న తరహా పారిశ్రామికులు ఏర్పాటుచేసిన చేనేత స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ వి శ్రీనివాసరావు, ఎస్‌బిఐ డిఎం ఖరీమున్నీసా గాబ్రీ, సమర్పణ ఏబీఆర్. డీడీఎం వినాగ్ కుమార్, ఆర్బీఐ ఎల్‌డీఓ వైభవ్ వ్యాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ పవన్ కీర్తి, ఆర్బీఐ అధికారిణి తాన్యా సంగ్మా పాల్గొన్నారు.

కిషోర బాలికలకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రాజాపేట

జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నెమిల గ్రామంలోని ఉన్నత పాఠశాల కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభారాణి, విజయలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

దివిష్ ల్యాబ్ పట్ల చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండల పరిధిలోని లింగోజిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల దివిస్ లేబరేటరీ పరిశ్రమ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పరిశ్రమ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆరెగూడెం గ్రామస్తులు మంగళవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. దివీస్ ల్యాబ్ కాలుష్యం వలన పంటలు పండడం లేదని భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని, గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారని, కాలుష్యాన్ని తరలించాలని, ప్రత్యామ్నాయంగా కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని, ఉత్పత్తుల వలన భూగర్భ జలాలు కలుషితమై, కలుషిత నీటిని తాగి పశువులు గత 20 సంవత్సరాలుగా మృత్యువాత పడుతున్నాయని, భూగర్భ జలాలు కలుషితం కావడం వలన ప్రజలు అనారోగ్యం పాలై కాళ్ల మంటలు దురద రకరకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ రాత్రి వేళలో ఆగిపోయినంత పరిస్థితి ఉందని ఆరోపించారు. గ్రామాన్ని ప్రజలు వదిలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, తక్షణమే పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్, మాజీవార్డు సభ్యుడు నాగరాజు రెడ్డి ఉన్నారు.

పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఆలేరు పట్టణంలో గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ఏకశిలా పాఠశాలలో అభినందన సభ నిర్వహించడంతో పాటు బహుమతుల ప్రదానోత్సవం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాల వైపు ప్రయాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు ధూపటి వెంకటేష్, కందుల నాగరాజు, కంతి విక్రమ్, కామునిప్రణయ్ వైస్ ప్రిన్సిపాల్ నఫీస్ ఉన్నిసా ఏకశిలా ఉపాధ్యాయులు వంశీధర్, మహేష్ సమక్షంలో టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి ఘనగాని అక్షయ సంధ్య, రెండవ బహుమతి గుడ దీక్షిత్ గౌడ్, మూడవ బహుమతి నిగ్గుల సాయికుమార్, మూడవ బహుమతి పూల సృజన, బందెల శివ సాయి లకు బహుమతులు అందజేశారు.

సందేశ్ కాళీ ఘటన కారకులను కఠినంగా శిక్షించాలి

- ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జుపెల్లి దీపిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ అనే ప్రాంతంలోని మహిళలు జిహాదీ గ్రూపు ద్వారా లైంగికంగా దోపిడీకి గురవుతున్నారని అందుకు కారకులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జుపెల్లి దీపిక అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సందేశ్ ఖాళీ స్త్రీద్వేషానికి వ్యతిరేకంగా నిలబడటం మన బాధ్యత అన్నారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు, షాజహాన్ షేక్ మరియు అతని అనుచరులు అధికారాన్ని అడ్డు పెట్టుకొని సందేశ్ ఖాళీ ఒక మారు మూల గిరిజన తెగ ప్రాంతంలోని ప్రజలపై దాడులు, అక్రమ భూకబ్జాలు, మహిళలపైన లైంగిక దాడులు చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నల్గొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ పవన్,ఖేల్ కన్వీనర్ నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బొజ్జ సూర్యనారాయణ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి డా. బొజ్జ సూర్యనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భువనగిరిలో సూర్యనారాయణ రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్టు చైర్మెన్ పబ్బు నారాయణ ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేతలు అన్నారు. మంగళవారం యూత్ ఫర్ సేవ వారి సహకారంతో జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలోని హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, జామెటరీ, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం నారాయణ, మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ ప్రతినిధి మెంగ అరవింద్, జగన్నాథం ట్రస్టు సభ్యులు తుర్కపల్లి సురేందర్, కవిడే సురేష్, నారి రామస్వామి, హాస్టల్ వార్డెన్ సునీల్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

భువనగిరి ఎంపీ టికెట్ చామలకు కేటాయించాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి ఎంపీ టికెట్ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సెల్ఫీ వీడియో ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ సోషల్ మీడియాలో అప్లోడ్ చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గార్ల తోపాటు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

అంగన్వాడీలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మర్రిగూడ
మండలంలోని కుదాబక్షపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద మహిళా సాధికారితపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈనెల 8 వరకు అంగన్వాడీ కేంద్రాలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పార్వతి, అంగన్వాడీ టీచర్ విజయ,తల్లులు పాల్గొన్నారు.

సీఐటీయూ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -పెద్దవూర
మండలంలోని పర్వేదుల గ్రామంలో మంగళవారం సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కె భాషీర్ అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బ రామ చంద్రయ్య పర్యవేక్షణలోసీఐటీయూ గ్రామశాఖను కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు గా బూసరాజులచ్చయ్య,కార్యదర్శి గా యనమల వెంకన్న, ఆర్ బగ్గు సహాయ కార్యదర్శిగా లచ్చు,ఎస్కె మొయినిద్దీన్,ఎలిమినేటి వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య మాట్లాడుతూ అధ్యయన పోరాటాలతో ఉద్యమానికి ఊపిరిచ్చేది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు.

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్
రాష్ట్రంలో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం ప్రజాభవన్‌లో ప్లానింగ్ కమిటీ ఉప చైర్మన్ చెన్నారెడ్డి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్యలను కలిసి రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న మేము సర్పంచ్లుగా ఉన్నప్పుడు చేసిన బిల్లులు ఇంకా చెల్లించలేదని తాజా మాజీ సర్పంచులు ప్రగతిభవన్ లో ప్రజావాణి లో వినతి పత్రం సమర్పించారు. ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య గారు స్పందించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు సుర్వి యాదయ్యగౌడ్ కొలను శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

రైతులపై అటవీ అధికారుల వేధింపులు ఆపాలి



- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం
రాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు ఆపాలలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మండలంలోని రాచకొండ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులను అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో మంగళవారం ఆయన బాధితులతో కలిసి మాట్లాడారు. ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్,నెట్టు శ్రీకాంత్,మండల పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల విజయకుమార్, వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ,నాయకులు గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్, సత్తయ్య, నల్లవోతు నరసింహ,రఘు,లాలు,రాములు, నల్లవోతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వట్టెజానయ్యయాదవ్ దారెటు?

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు
- కేసీఆర్‌ను కలిసిన బీఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సూర్యాపేట
లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ భేటీ అయ్యారు.అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు ఉంటుందని ఇరు వర్గాలు ధ్రువీకరించాయి. దీంతో సూర్యాపేట జిల్లాలో బీఆర్ఎస్, బీఎస్పీల మధ్య కొన్నిచోట్ల హర్షం వ్యక్తం చేస్తుండగా ఇంకొన్ని చోట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. మరి ఈ నేపథ్యంలో జిల్లాకేంద్రంలో చూస్తే....గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని రాజకీయంగా విభేదించి బయటికి వచ్చిన మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ బీఎస్పీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే.మరి రాష్ట్ర స్థాయిలో ఇరు పార్టీల కలయిక నేపథ్యంలో జానయ్య పరిస్థితి ఎంటన్నది చర్చనీయాంశంగా మారింది.గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జానయ్యపై ఒకేరోజు 70 కేసులు నమోదైన విషయం తెల్సిందే. ఇవన్నీ జగదీశ్‌రెడ్డి డైరెక్షన్‌లో జరిగాయని ఆనాడు బీఎస్పీ చీఫ్ ప్రవీణ్‌కుమార్ జానయ్యకు మద్దతుగా నిలిచారు. కేసుల నేపథ్యంలో అప్పటికి జానయ్య అజ్ఞాతంలో ఉన్న సమయంలోనే ఆయనకు అండగా ప్రవీణ్‌కుమార్ నిలిచిన విషయం తెల్సిందే. ఇదే కాకుండా జగదీశ్‌రెడ్డి ఓటమే లక్ష్యంగా సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా జానయ్యను ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. అనంతరం జానయ్య గెలుపు కోసం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తో జిల్లా కేంద్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి రాజకీయ వేడిని రాజేశారు.ప్రధానంగా జగదీశ్‌రెడ్డి ఓటమే టార్గెట్ గా బీఎస్పీ ప్రచారం కొనసాగిన విషయం తెల్సిందే. అనంతరం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములకు జానయ్య కీలకంగా మారిన విషయం తెల్సిందే.ఇక రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, బీఆర్ఎస్ ఓటమి పాలైంది.కొన్ని రోజులు రాజకీయంగా స్తబ్దతగా ఉన్న జానయ్య ఇటీవలే మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం సమయంలో బి.ఆర్.యస్ తిరుగుబాటు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డికి మద్దతు తెలిపారు. తన భార్య 13 వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుకతో పాటు బీఎస్పీకి చెందిన కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, అన్నేపర్తి రాజేష్‌లతో కూడా అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేయించారు.ఈ ఎపిసోడ్‌లో కాంగ్రెస్ పూర్తి స్థాయిలో దిలిప్ రెడ్డి కి మద్దతు ఇచ్చిన విషయం తెల్సిందే. ఆ సమయంలో కాంగ్రెస్‌కు చెందిన అగ్రనేతలు, ఎమ్మెల్యేలు జానయ్యతో మాట్లాడి బీఎస్పీ కౌన్సిలర్ల మద్దతు తీసుకున్నారు.కాగా అనంతరం అవిశ్వాసం వీగి పోవడంతో అసంతృప్తి కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు.కాగా వట్టే జానయ్యతో పాటు బీఎస్పీ కౌన్సిలర్లు రేణుక,అన్నేపర్తి రాజేష్,గండూరి పావని కృపాకర్‌లు మాత్రం కాంగ్రెస్‌లో చేరలేదు.ఇందులో గండూరి పావని కృపాకర్ మాత్రం త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరుతామని ప్రకటించిన విషయం తెలిసిందే.ఇదిలావుండగా జానయ్య ను రాష్ట్ర పార్టీలోకి తీసుకొని కమిటీలో కీలక బాధ్యతలు అప్పజెప్పాలని పార్టీ భావించింది. ఇదే కాకా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నల్గొండ స్తానం నుంచి జానయ్యను ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలని ప్రవీణ్‌కుమార్ సమాలోచనలు చేశారు. ఇందుకు జానయ్య కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.కాగా ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారడంతో బీఎస్పీ చీఫ్ కేసీఆర్‌ను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని ప్రకటించడం సంచలనం సృష్టిస్తోంది.మరి ఈ నేపథ్యంలో వట్టే జానయ్యయాదవ్ ఈ ప్రకటన పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)
మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన జోగు ఆంజనేయులు ఇటీవల వెలుబడిన ఉపాధ్యాయుల ఫలితాలలో మూడు ఉద్యోగాలు సాధించారు. కొరటికల్ గ్రామానికి చెందిన జోగు ఐలయ్య అబ్బ సాయమ్మల పేద కుటుంబానికి చెందిన ఆంజనేయులు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి వరకు భువనగిరిలో ఇంటర్మీడియట్ హైదరాబాదులో డిగ్రీ, పీజీ కొరకు చదువుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పోటీ పరీక్షలలో రాష్టా స్తాయి ఓ పెన్ కేటగిరీలో 58వ ర్యాంక్ సాధించి మూడు ఉద్యోగాలను సాధించారు.

విద్యార్థులు వ్యాసరచనతో మేథోశక్తి పెంచుకోవాలి

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన పలువురు విద్యార్థులు
- విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్
విద్యార్థులు వ్యాసరచనాలతో మేథోశక్తి పెంచుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.జిల్లాలో ఆర్‌బీఐ లిట్రాసి వీక్ నిర్వహించిన కాంపిటేషన్ ద్వారా వివిధ కేటగిరీల్లో గెలిసి మొదటి బహుమతులు పొందిన జీపీహెచ్ఎస్ ఆత్మకూరుఎస్ నుండి 10వ తరగతి చదువుతున్న జే.మౌనిక, తెలంగాణ మోడల్‌స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పి.శ్రీహర్షిత,ఏ.శ్రీధర్‌లకు మంగళవారం తన చాంబర్‌లో రూ. 2000క్యాష్ ప్రైజ్ చెక్కులను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌బీఐ నిర్వహించిన ఫైనాన్సిల్ లిట్రాసివీక్ సందర్భంగా నిర్వహించిన వివిధ కాంపిటేషన్స్‌లలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో నిర్వహించే కాంపిటేషన్స్‌కు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు విలువలు,విద్యతో పాటు వివిధ రకాల కాంపిటీషన్‌లలో పాల్గొని జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు అందించాలని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం బాపూజీ, డీఏఓ అశోక్, ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, హెచ్ఎం డి.శంకర్, ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ జనార్దన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్
గురుకుల ఉద్యోగాలు సాధించిన నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు బి.రమ్య, జి.లింగస్వామి, వై.ఎల్లేష్, జి.పరశురాంలను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ అభినందించారు. తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కష్టపడితే సాధించనిది అంటూ ఏమీ లేదని విద్యయే మనిషికి విజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్లు వి.శ్రీనివాసులు, డాక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు డాక్టర్ ఎస్. దీపిక, ఎస్. లవేందర్ రెడ్డి, డాక్టర్ వెల్దండి శ్రీధర్, జి.గోవర్ధనగిరి, డాక్టర్ టి.సైదులు, ఎస్. ప్రభాకర్, ఎం. లింగస్వామి, డి.అంజయ్య గ్రంథపాలకులు డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధుపై జెడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే మధ్య రగడ



నవతెలంగాణ-భువనగిరిరూరల్
రైతుబంధుపై జడ్పీ సమావేశంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే సందర్భంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గత ప్రభుత్వంపై రైతుబంధు రాళ్ల బోళ్లకు రాదని తీవ్రవిమర్శలు చేయగా, జడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి సభ కాదని, సమస్యపైన మాట్లాడాలని సూచించారు. ఇద్దరూ తీవ్ర విమర్శలు చేసుకోగా, ఎమ్మెల్యే మైక్ కట్ చేశారు. చివరకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జోక్యం చేసుకొని, రైతుబంధు మూడున్నర ఎకరాల వారికి వచ్చిందని, విడుదలవారీగా ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యలను రివ్యూ సమావేశం నిర్వహించి, సమస్యను పరిష్కరించాలని తెలిపారు. పలుచోట్ల ప్రోటోకాల్ మార్చి కార్యక్రమాలు శిలాఫలకాలు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారాని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కావద్దని తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ అధికారులందరూ చట్ట ప్రకారం పనిచేయాలని, పాత పద్ధతిలో పనిచేస్తామంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను ఇసుక మాఫియాను అంతం చేయడానికి మూడు కిలోమీటర్లు సి వై కాంట్రాక్టర్ వేసిన రోడ్డును జెసిబిలతో జాన్సన్ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాలకు 500 రూపాయల సిలిండర్ పథకాలు గతంలో ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆధార్ మొబైల్ నెంబర్ విద్యుత్ బిల్లు ఫోన్ నెంబర్ రేషన్ కార్డులోని ఫోన్ నెంబర్ సభ్యుల పేర్లతో లింక్ అయిన వారు మాత్రమే ప్రస్తుతం లబ్ధి పొందుతారని, మిగతావారు మండల ఆఫీసులో గాని మున్సిపాలి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎక్సైజ్ సూపర్డెంట్ సైదులు మాట్లాడుతూ కల్తీ మద్యం గంజాయి డ్రగ్స్ నిర్మల పట్ల కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, రాష్ట్రంలోని జిల్లాలో ఫ్రీ డ్రగ్స్ గా చేయుటకు కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి స్థానానికి ప్రజాప్రతినిధుల సూచనల మేరకు బెల్ట్ షాపులకు మందు సప్లై చేసే వైన్ షాప్ లపై చర్యలు ఉంటాయని, ఇప్పటికే జిల్లాలోని 16 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జెడ్పి సిఈఓ శోభారాణి, కాంగ్రెస్ జడ్పీ ఫోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, జడ్పిటిసిలు అనురాధ,నరేందర్ గుప్తా, గోలి ప్రణీత, ఎంపీపీలు నారల నిర్మల వెంకటస్వామి యాదవ్, నూతి రమేష్ రాజు, చీర శ్రీశైలం, జిల్లాస్థాయి అధికారులు అనురాధ, అన్నపూర్ణ, శంకరయ్య, కృష్ణయ్య, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలి

నవతెలంగాణ -చిట్యాల టౌన్
మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండి.అక్బర్ డిమాండ్ చేశారు . మంగళవారం నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పడకలుగా పెంచి, అదనంగా డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్ ,సీనియర్ నాయకులు దేశ గాని బాలరాజు, మేకల బిక్షం , దామనూరి అంజయ్య పాల్గొన్నారు.

కూలీ బంధు పథకాన్ని తీసుకురావాలి



- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ -కట్టంగూర్
వ్యవసాయ కార్మికులకు కూలీ బందు పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామంలో జరిగిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా వ్యవసాయ కూలీల పేద బతుకులు మారటం లేదని దీనికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల బతుకులు మారాలంటే కూలీ బంధు పథకాన్ని తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కుదించడంతో చేసిన పనులకు నెలల తరబడి వేతనాలు రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రతి వ్యవసాయ కూలి కుటుంబానికి 12000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని దాన్ని వెంటనే అమలు చేయడంతో పాటు వ్యవసాయ కార్మికులందరికీ కూలి బందు పథకాన్ని ప్రవేశపెట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు,.మండల అధ్యక్షులు ఇటికాల సురేందర్, మండల నాయకులు వనమా అండాలు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు గాదనబోయిన కుమార్, నిమ్మనగోటి మంజుల, ఎలక మంజుల, వసుపుల వనజా,జాల శ్రీను, మంగమ్మ, అనిలా, రజిత. తరాల లక్ష్మి,మేకల శ్రీహరి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జయవీర్ పూజలు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్
మండలంలోని రంగూండ్ల గ్రామంలో రంగమ్మ గుండ్లలో నూతనంగా వెలసిన శ్రీశ్రీశ్రీ భగుడు పంచాయితన శివాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠాపనలో బాగంగా మంగళవారం రెండవ రోజు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు పున: పూజ యంత్ర పూజ, మూలమంత్ర హెూమం, మధ్యాహ్నం విగ్రహ ఊరేగింపు దేవాలయ బలిహరణ,సాయంత్రం జలాధివాసం, ధాన్యాదివాసం, శయ్యాదివాసం, పుష్పధివాసం, హారతిమంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలు చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీఅంగోత్ భగవాన్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆంగోత్ బాలునాయక్ ,మాజీ సర్పంచ్ లీలా వతి కోట్యానాయక్ , మాజీ ఉప సర్పంచ్ లు బాబురావు ,శ్రీను ,ఇరిగేషన రిటైర్డ్ అధికారి సర్దార్ , యూత్ అధ్యక్షుడు నరినాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ పాండునాయక్ ,తాపీ కార్మిక యూనియన్ మండల అధ్యక్షుడు మంగ్తనాయక్ , గ్రామ పెద్దలు హరినాయక్ ,శంకర్ ,బిజెపి నాయకులు పాండునాయక్ ,కిషన ,సర్దార్ ,పంతు నాయక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించే సమాజం ఉన్నతంగా నిలబడుతుంది



నవతెలంగాణ -పెద్దవూర
మహిళలను గౌరవించే సమాజం ఉన్నతంగా నిలబడుతుందని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. మంగళవారం మండలం లోని నాయినవాని కుంట తండా లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లింగ వివక్షపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు లింగ వివక్ష లేకుండా చూడాలని ఆడ, మగ ఇద్దరు సమానమే నని అన్నారు.లింగ వివక్ష అనే ఆలోచన ఉండరాదన్నారు. ఆడ, మగ సమానమేనని అన్న భావన ప్రతి ఒక్కరిలో కలిగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు జహీదా బేగం,ఆయా శౌరి, గర్భిణీలు రాజేశ్వరి, దివ్య, సునీత, పూజ, బాలింతలు అనూష, కమిలి, శైన, సఖి, పాప, కోటి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం



నవతెలంగాణ-రామన్నపేట
రామన్నపేట-పల్లెపహడ్ రూట్‌లోని గుంతలమయమైన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దుబ్బాక గ్రామ సమీపంలో గుంతలమయంగా మారిన రోడ్డు వద్ద ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గతంలో కురిసిన అకాలవర్షాల మూలంగా రోడ్డు ద్వంసమయి గుంతలమయంగా మారి అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు సత్వరమే స్పందించి దుబ్బాక శివారుతోపాటు ద్వంసమైన ప్రతి చోట మరమత్తులు నిర్వహించాలని లేనిపక్షంలో సిపిఐఎం పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి గుండాల భిక్షం, నాయకులు గట్టు నర్సింహ్మా, భూడిద భిక్షం, గంటేపాక శివ కుమార్, గట్టు సుందర్, వేముల మల్లేషం, తెల్కలపల్లి యాదగిరి, గుండాల అనీల్, కంబాలపల్లి శ్రీశైలం, గట్టు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శివుని తలపాగా నేయుట ప్రారంభం



నవతెలంగాణ -నకిరేకల్
మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహాశివరాత్రి వేడుకలకు శివుని తలపాగా నేసే కార్యక్రమం సోమవారం సంఘం డేయింగ్ భవనంలో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం పర్సనల్ ఇన్‌చార్జ్ జే. రంజిత్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు మూడు దు ఢ్ల సత్తయ్య, చిలుకూరి లక్ష్మీ నరసయ్య, రావిరాల మల్లయ్య, యలగందుల కృష్ణమూర్తి, చిలుకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంజీయూలో మేధో సంపత్తి హక్కులపై సెమినార్

నవతెలంగాణ- నార్కట్‌పల్లి
ఎంజీయూలో మేధో సంపత్తి హక్కులపై నేడు ఉదయం11 గంటలకు కాన్ఫరెన్స్ హాల్లో సెమినార్ నిర్వహించనున్నట్లు ఔపీఆర్‌సెల్ బాధ్యులు డాక్టర్ దోమల రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పాలసీస్ ఫర్ స్టేట్ యూనివర్సిటీస్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఇన్ ట్రెడిషనల్ నాలెడ్జ్ అండ్ బయోటెక్నాలజీ అనే అంశంపై నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, ఆచార్య జిబిరెడ్డి, లా కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం, సిహెచ్.ప్రశాంతి హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 06, 2024 | www.navatelangana.com

నిరుపేదలకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ



రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న గృహజ్యోతి పథకం మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ వర్తింపజేయాలని కోరుతూ సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేశ్ మంగళవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఉపయోగించుకునే నిరుపేదలే ఉన్నారన్నారు.ఆ ధార్ కార్డు,ఇతర అర్హత కార్డులు కలిగి ఉన్నవారికి మాత్రమే పథకం వర్తిస్తుందని పేర్కొంటూ ప్రభుత్వం లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఎల్ఆర్ఎస్ విధానాన్ని ఉచితంగా అమలు చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎల్ఆర్ఎస్ విధానాన్ని ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని ఇప్పుడు దాన్ని అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పేర్కొన్నారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయాలని లేకుంటే బీఆర్ఎస్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కనీస వేతనాల జీవోలను సవరించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చింతలపాలెం



కనీస వేతనాల జీవోలను సవరించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జువారి సిమెంట్ కాంటాక్ట్ కార్మికుల సమావేశం మంగళవారం శౌరి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పదేండ్ల కాలంలో కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా తీసుకొచ్చారని విమర్శించారు.కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 43 ఉంటే 4 లేబర్‌కోడ్‌లు తీసుకువచ్చి కార్మికులకు ద్రోహం చేశారన్నారు.మోడీ కార్మిక విధానాలపై సీఐటీయూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని, కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.26,000 ఇవ్వాలని తీర్పునిస్తే అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత,పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, కరువు భత్యం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వివిధ షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేస్తున్న షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు సమస్యలపై సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యపరిచి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా గత నెలలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం 20 కోట్ల మంది పాల్గొని కార్మికులు సమ్మెను జయప్రదంగా నిర్వహించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కార్మికులకు 73 షెడ్యూల్ పరిశ్రమ వేతనాలకు సంబంధించి జీవోలను సవరణ చేసి, కనీస వేతనం రూ.18000 ఇవ్వాలన్నారు. అనంతరం సిమెంట్ క్లస్టర్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ వట్టపు సైదులు మాట్లాడుతూ సిమెంటు పరిశ్రమలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సిమెంట్ పరిశ్రమలు పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలంశ్రీను, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగడుపుల ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు శ్రీను, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, గురవయ్య కమల్, రాజశేఖర్, నాగరాజు, గురవయ్య, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

నవతెలంగాణ-కోదాడ



తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో గ్రామమహిళలు మంగళవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురుమహిళలు మాట్లాడుతూ దొరకుంట గ్రామంలో తాగునీటి కష్టాలు తీవ్రస్థాయికి చేరాయన్నారు. ముఖ్యంగా గ్రామంలోని హరిజనవాడలో సరైన నీటి సరఫరా లేక తాగేందుకు గుక్కెడు నీరు రాక ఇబ్బందులు తప్పడం లేదన్నారు.తమ గోడును ఎవరికి చెప్పుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ట్యాంకర్ ఉన్నప్పటికీ ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రాధాన్యత ఇవ్వకుండా గ్రామంలో చేపట్టే సీసీరోడ్లు, డ్రయినేజీ వంటి పనులకు కాంట్రాక్టర్ అవసరాలు తీర్చేందుకు ఉపయోగిస్తున్నారన్నారు. ఇదేమిటని అడగగా కాంట్రాక్టర్‌కు ఊరికే ఇవ్వడం లేదని, 300 రూపాయలు చెల్లిస్తేనే ఇస్తున్నామంటూ సమాధానం చెబుతున్నారన్నారు. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలం దొరకుంట గ్రామంలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చిందన్నారు.ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని తాగునీటికష్టాలు తీర్చాలంటూ వేడుకున్నారు.

చేనేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహేందర్ రెడ్డిని శిక్షించాలి

నవతెలంగాణ-చండూరు

చండూరు.. చేనేత కార్మికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి, కులాన్ని దూషించిన సిరిసిల్ల కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు చేపట్టి తగిన శిక్షపడేలా చేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా పార్టీ నుంచి తొలగించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చేనేతలు, పద్మశాలీలు అంత ఐక్యంగా ముందుకు వచ్చి మహేందర్ రెడ్డి పైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బుధవారం నుంచి ఉద్యమ కార్యాచరణ అమలు చేస్తామని పేర్కొన్నారు.. కేకే మహేందర్ రెడ్డి చేనేత కార్మికులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆయన ఎక్కడ తిరిగితే అక్కడకు వెళ్లి అప్పడాలు, కాండోమ్ దండలతో సన్మానించక తప్పదని హెచ్చరించారు. చేనేతల పట్ల పద్మశాలీల పట్ల ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెంగాణ-చిట్యాలటౌన్



మండలం లోని చిన్న కాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశా లలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యా యులుగా, అధికారులుగా వ్యవహరించి పాఠశాల బాధ్యతలను నిర్వర్తించారు. ప్రిన్సిపాల్ గా రొండి చైతన్యశ్రీ,, జిల్లా కలెక్టర్ గా బొమ్మగోని ప్రత్యూష, విద్యాశాఖ మంత్రిగా మామిడి క్రితిక్ష, జెడ్పీ చైర్ పర్సన్ గా బాగం మహాలక్ష్మి, జిల్లా విద్యాధికారిగా ఆవుల వంశీ, జిల్లా ఉపవిద్యాధికారిగా రొండి సబిత, మండల విద్యాధికారిగా రూపని ప్రసన్న లతో పాటు ఉపాధ్యాయులుగా ఆనంది, విన్ని, ఇందు, వర్షిత, విద్యశ్రీ, అలేఖ్య, శివమణి, మణికుమార్, శివసాయి, మల్లికార్జున్, విశ్వసాయి, జ్యోతి, శ్రీనాద్, సుప్రీత్, మత్స్యగిరి, షైబాజ్, రిశాకుమారి, రిషిక,అఖిల్, నర్సింహా స్వామి, శశికుమార్, ప్రణీత్, శివతేజలు వ్యవహరించారు. ప్రతిభ చాటిన వారిని పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అభినందించి బహుమతులు అందజేసి మాట్లాడారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, బొడిగె రాణి, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి



- జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మెన్ రేఖల భద్రాద్రి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని క్రైస్తవులకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్, ఏబీసీఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రేఖల భద్రాద్రి కోరారు. మంగళవారం నల్గొండ చర్చిలో పాస్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా గెలిపించుకోవడం జరిగిందని తెలిపారు. నల్గొండ నియోజకవర్గంలో కూడా 16 వేల మంది క్రైస్తవులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అండగా ఉండి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్లకు రాష్ట్రంలో ఒక ఎమ్మెల్సీ, రాజ్యసభ , రెండు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవులను ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో క్రిస్టియన్లకు ఒక రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవి ఇవ్వాలని కోరారు. రాష్ట్రస్థాయిలో గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ తనకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పలుమార్లు కలిసినందున ఆయన చొరవ తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పాస్టర్లు, దైవ సేవకులు కట్ట మోసయ్య, జాన్ బాబు, మధుసూదన్, శేషయ్య, కె.యో వెల్, సామెల్, రమేష్, మిషక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-కట్టంగూరు

మండలంలోని పామనగుండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రాఘవచారి, మాజీ సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, గుండాల శ్రీను,నూకల చంద్రయ్య, బండారు గణేష్, బీమనబోయిన నర్సింహా పాల్గొన్నారు.

కోదండపురంలో వైభవంగా రథోత్సవం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గుడిపల్లి మండలం కోదండపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మెన్ ముచ్చర ఏడుకొండలు, మాజీ సర్పంచ్ మైనం వెంకటయ్య, అంజిరెడ్డి, పోశంరెడ్డి సైదిరెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అర్చకులు కొముండూరి శ్రీనివాసచార్యులు, శ్రీధర్, శ్రీకాంత్, రమణపాల్గొన్నారు.

గ్రామస్తుల గస్తీలు అభినందనీయం: ఎస్సై

నవతెలంగాణ-రాజపేట

గ్రామాల్లో దొంగతనాల నివారణకు గ్రామస్తులు గస్తీలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. షాపు యజమానులు షాపు బయట లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజాపేట మండల గ్రామాలలో గత కొన్ని రోజులుగా గ్రామ యువత, ప్రజానీకం ఏ విధంగానైతే రాత్రి పూట గ్రామాలలో దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తున్నారో అదే మాదిరిగా ఈరోజు కూడా గస్తీ చేయాలని కోరారు. ఏదైనా అనుమానం కలిగినట్లయితే వెంటనే సమాచారం పోలీసులకు అందించాలన్నారు.

అక్రమ నిర్మాణాల పట్ల చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బీబీనగర్



మండల కేంద్రంలోని లెప్రసీ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం పట్ల చర్యలు తీసుకో వాలని బుధవారం స్థానిక తహసిల్దార్ శ్రీధర్‌కు బిజెపి జిల్లా నాయకులు పిట్టల అశోక్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి పీడితుల కోసం గత ప్రభుత్వం సర్వేనెంబర్ 495లో రెండు ఎకరాల స్థలం కేటాయించిందని, ఇట్టి భూమిలో కేవలం ముగ్గురు మాత్రమే లబ్ధిదారులకు ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారు. కానీ గత కొన్ని నెలలుగా కొందరు అక్రమంగా స్థలాని కబ్జా చేసి సుమారు 20 మంది వరకు ఇంటి నిర్మాణాలు చేపట్టినారన్నారు. అంతే కాకుండా సుమారు 300 గజాల స్థలంలో చర్చి నిర్మించినట్లు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలకు స్థానిక పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అధికారి సహకారంతో నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంట నాయకులు వెంపటి సుదర్శన్, డికొండ సత్యనారాయణ, పొట్ట నరసింహ, తదితరులు ఉన్నారు.

నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-భువనగిరి

గత ప్రభుత్వంలో మంజూరు అయిన సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పార్కులు పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు కు డిఆర్ఎస్ కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. శివరాత్రి మరియు రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా వివిధ ఆలయాలలో మరియు మసీదులలో లైట్లు మరియు పారిశుద్ధ పనులను చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోమారి సుధాకర్ రెడ్డి పంగరెక్కల స్వామి ఏవీ కిరణ్ కుమార్ అంద శంకర్ పాల్గొన్నారు.

రూ.49.66 కోట్లతో మున్సిపల్ బడ్జెట్ అమోదం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపల్ వార్షిక బడ్జెట్‌ను మంగళవారం చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయ, వ్యయ అంచనాల లెక్కలు చూస్తే రూ.16.77 లక్షలు మాత్రమే మిగులు కనిపిస్తుంది. ఆయా విభాగాల నుంచి రూ.49.66 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు చూపించిన చైర్మెన్, అదే స్థాయిలో రూ.49.49 కోట్ల వ్యయ అంచనాలతో బడ్జెట్ను రూపొందించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.46.88కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదం పొందింది. వివిధ ఆదాయ వ్యయాలతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.16.77లక్షల మిగులు బడ్జెట్ ఉంటుందని బడ్జెట్ ప్రతిపాదనలో పేర్కొన్నారు. పన్నులు, అద్దెలు తదితర రూపకాల్లో రెవెన్యూ విభాగం నుంచి రూ.19,01,80,000, క్యాపిటల్ రిపిఫండ్‌గా రూ.25,35,00,000, డిపాజిట్లు అడ్వాన్సుల రూపంలో రూ.2.52కోట్ల ఆదాయం లభిస్తుందని బడ్జెట్‌లో తెలిపారు. నూతన ఆర్థిక సంవత్సరం నాటికి ఓపెనింగ్ బ్యాలెన్స్‌గా ఉండే రూ.2,77,72,000తో కలిపి మునిసిపల్ వార్షిక ఆదాయం రూ.49,66,52,000 గా బడ్జెట్‌గా రూపొందించారు. ఆర్థిక సంవత్సరానికి వ్యయ పద్దుగా జనరల్ ఫండ్, రూ.21,62,75,000, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా రూ.25.35కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌గా రూ.2.52కోట్లు మొత్తంగా రూ. 49,49,75,000 వ్యయం అవుతుందని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి బడ్జెట్ ఆదాయ వ్యయాలు పోగా రూ.16.77లక్షల మిగులు ఉంటుందని అధికారులు ప్రాతిపాధించారు.

ఎన్జీ కళాశాలలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో వ్యా యామ విద్యా, మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యం లో సోమ, మంగళవారాలలో నిర్వహిం చిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ అభినందించారు. గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 7న బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి, అదేవిధంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, పాల్గొన్నారు.

నిషేధిత స్థలాల క్రమబద్ధీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలో నిషేధిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించామని తహసీల్దార్ ఎన్. హరిబాబు తెలిపారు. సోమవారం ఆయన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములను ధరణిలోని నిషేధిత భూములుగా పేర్కొన్నారు. దీంతో భూములు అమ్మేందుకు గాని కొనుగోలు చేయడం, నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం లేకుండా పోయిందని 2020 జనవరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం ఎత్తి వేయాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ మండలంలో సుమారు 1,496 మంది బాధితులు దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ తెలిపారు. ఆదివారం నుండి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఆరుగురు సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. దరఖాస్తు దారులకు ఫోన్ చేసి పిలిపించి వారి వద్ద ఉన్న ఒరిజినల్స్ పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు. భూమి మార్కెట్ విలువను బట్టి మండల డివిజన్, కలెక్టర్ స్థాయిలో నిషేధిత అనే విషయాన్ని ధరణి నుండి తొలగిస్తారని తెలిపారు.

సీఎం పీఆర్ఓగా శ్రీనివాస్ రావు నియామకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు (వి ఎస్ ఆర్) నియమితులయ్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. 20 ఏండ్లుగా జర్నలిస్టు వృత్తిలో శ్రీనివాస్ ఉన్నారు. ఈటీవీ, మహా న్యూస్, బిగ్ టీవీతో పాటూ పలు సోషల్ మీడియాలో రిపోర్టర్, ప్రజెంటర్‌గా శ్రీనివాస్ పని చేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామం. ఆయన నియామకంపై గ్రామస్థులు, మిర్యాలగూడ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.